**పత్రికా ప్రకటన** **తేది.17.06.2021**

రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు శ్రీ టి. హరీష్‌రావు అధ్యక్షతన రెవెన్యూ మోబిలైజేషన్ పై కేబినెట్ సబ్ కమిటీ బి.ఆర్.కె.ఆర్. భవన్ లో గురువారం సమావేశమైంది. సబ్ కమిటీ సభ్యులైన మున్సిపల్ శాఖామాత్యులు శ్రీ కె.తారక రామారావు, ఎక్సైజ్ శాఖామాత్యులు శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సోమేశ్ కుమార్ , ఆర్థిక శాఖ సలహాదారు డా. జి.ఆర్ రెడ్డిలు సమావేశానికి హాజరయ్యారు.

సమావేశంలో రెవెన్యూ మోబిలైజేషన్ పై అధికారులు వివరణాత్మక ప్రదర్శన ఇచ్చారు. సబ్ కమిటీ వారి ప్రతిపాదనలపై చర్చించి , వివిధ స్టేక్ హోల్డర్స్ తో సంప్రదింపులు జరిపిన తరువాత ప్రాథమిక నివేదికను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారికి సమర్పించాలని నిర్ణయించింది.

ఈ సమావేశంలో భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ సునీల్ శర్మ, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి శ్రీ కె.రామకృష్ణారావు, మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీ అర్వింద్ కుమార్, ఐ.టి. శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ జయేష్ రంజన్, రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ సిఐజి శ్రీ వి.శేషాద్రి, ఆర్థిక శాఖ కార్యదర్శి డా. టి.కె.శ్రీదేవి, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ రోనాల్డ్ రోస్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ , వాణిజ్య పన్నుల శాఖ కమీషనర్ నీతూప్రసాద్, సిసిఎల్ఏ స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి సత్యశారద తదితర అధికారులు పాల్గొన్నారు.

---

జారీచేసినవారు కమీషనర్, సమాచార పౌరసంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం